ప్రజాశక్తి

ఆదివారం 26 మార్చి 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

తిరువూరు బాలోత్సవంలో చిన్నారుల నృత్యాలు, లంబాడీ వేషధారణలో చిన్నారులు, కర్రసాము చేస్తున్న చిన్నారి

తిరువూరులో బాలోత్సవం సందడి

సృజనాత్మకతను ప్రదర్శించిన చిన్నారులు

ఆటపాటలతో అలరింపు ప్రతిభాపాటవాల ప్రదర్శనకు వేదికైన వైనం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు బాలోత్సవంలో చిన్నారులు సందడి చేశారు. తమ తమ సృజనాత్మక శక్తిని ప్రదర్శించారు. అటపాటలతో అలరించారు. శనివారం తిరువూరులోని శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాలలలో తిరువూరు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యాన పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలు, సజనాత్మక శక్తిని వెతికి తీసేందుకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈపోటీలను నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కాస్తూరిబాయి ప్రారంభించారు. మార్కులు, ర్యాంకుల కోసం నిత్యం విద్యార్థులను పుస్తకాలతో కుస్తీపటిస్తూ, ఒత్తిడికి గురిచేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో వారిలోని ప్రతిభాపాటవాలు కనుమరుగైపోతున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లల్లో మానసిక ఉల్లాసం కలిగించేందుకు, తమలోని ప్రతిభను ప్రదర్శించేందుకు తిరువూరు బాలోత్సవం వేదికగా మారింది. సంక్రాంతి పండగకు కూడా రాని ఆదరణ బాలోత్సవానికి రావటం విశేషం. ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన ఐదు నుండి పదో తరగతి విద్యార్థుల వరకు వందల సంఖ్యలో బాలోత్సవంలో పాల్గొని తమతమ కళానైపుణ్యాన్ని ప్రదర్శించి వీక్షకులను ఆకట్టుకున్నారు. కూచిపూడి నాట్యం, గ్రూపు, క్లాసికల్ డ్యాన్స్, జానపద నత్యాలు, ఏకపాత్రాభినయం, సైన్స్ ప్రదర్శన, క్విజ్, వ్యాసరచన, డిబేట్, ప్యాప్ పాయింట్, చిత్రలేఖనం వంటి పోటీలు జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించగా, వందలాది మంది బాల బాలికలు తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఇలాంటి కార్యక్రమాలతో పిల్లల్లో ఉత్సాహం పెరిగి వారిలో ఒత్తిడి తగ్గుతుందని పలువురు వ్యాఖ్యానించారు. పిల్లల ఆలోచనలు, ప్రతిభాపాటవాలు మనకు అందనిస్థాయిలో ఉంటాయని, విద్యార్థులకు అవకాశాలు ఇస్తే ఆకాశాన్ని తాకే శక్తి ఉంటుందని ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన ప్రముఖులు వ్యాఖ్యానించారు. విశాలత్వం, సమభావన, సజనోత్సవం కలగలిపితేనే బాలోత్సవమని పలువురు అభివర్ణించారు. తిరువూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి బాలబాలికలు హాజరయ్యారు. తమ తమ హాహభావాలను ప్రదర్శించారు. కష్టపడేతత్వాన్ని, కళానైపుణ్యాన్ని చిన్నారులను చూసి తోటి విద్యార్థులు ఎంతో నేర్చుకోవటానికి బాలోత్సం దోహదపడింది. మానసిక దఢత్వానికి ఉపయోగపడింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన బాలోత్సం సాయంత్రం 6 గంటల వరకూ సాగింది. ఈవేడుకలకు ఊహించిన దానికంటే విశేష ఆదరణ లభించటం ఆనందంగా ఉందని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. బాలోత్సవం ఎప్పుడు నిర్వహించినా తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని డాక్టర్ పెనుబల్లి నాగేశ్వరరావు, శ్రీ వాహిని ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు అన్నారు. యుటిఎఫ్ జిల్లా నాయకురాలు డి.అపర్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రెబ్బ మురళీకష్ణ, బాలోత్సవ నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.హరికష్ణ, కార్యదర్శి కడిమి పాపారావు, కోశాధికారి గుళ్లపల్లి వెంకటరత్నం, ఎం.నాగేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

(మరిన్ని చిత్రాలు, వార్తలు 8వ పేజీలో)

విఎంసికి స్కోచ్ సిల్వర్ అవార్డు

ఢిల్లీలో అందుకున్న మేయర్ భాగ్యలక్ష్మి

స్కోచ్ చైర్మన్ సమీర్ కొచ్చర్ నుండి అవార్డు స్వీకరిస్తున్న మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పక్కన విఎంసి అడిషనల్ కమిషనర్ కెవి.సత్యవతి

ప్రజాశక్తి - విజయవాడ : బయోమెథనేషన్ ప్రక్రియలో మెరుగైన ఫలితాలు సాధించినందుకుగాను విజయవాడ నగరపాలక సంస్థకు లభించిన స్కోచ్ సిల్వర్ అవార్డును శనివారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అందుకున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యాన జరిగిన 90వ స్కోచ్ అవార్డుల ప్రదానోత్సవంలో స్కోచ్ చైర్మన్ సమీర్ కొచ్చర్ చేతుల మీదుగా సిల్వర్ అవార్డును అందుకున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ తరుపున మేయర్ రాయన భాగ్యలక్ష్మి, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్టు) కెవి సత్యవతి హాజరై అవార్డు అందుకున్నారు. నగరంలో బయో-మెథనేషన్ ప్లాంట్ ద్వారా తడి చెత్త నుంచి బయోగ్యాస్ శక్తిని ఉత్పత్తి చేసి, ఆశక్తిని మురికినీటి శుద్ధి కర్మాగారం (ఎస్‌టిపి)కి విద్యుత్‌గా ఉపయోగిస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా నెలకు రూ.2.9 లక్షల విలువైన విద్యుత్ ఉత్పత్తవుతుంది. మురికినీటి శుద్ధి కర్మాగారానికి నెలకు రూ.2.1 లక్షల విద్యుత్ ఖర్చవుతుంది. అయితే బయోమెథనేషన్ ప్రక్రియ ద్వారా బయోగ్యాస్‌శక్తిని విద్యుత్‌గా మార్పు చేసి ఉపయోగించడం ద్వారా నెలకు రూ.80 వేలు ఆదా అవుతోంది. ఈ ప్రక్రియను విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ 2023 స్కోచ్ అవార్డుకు ప్రతిపాదించారు. గత ఏడాది నవంబర్లో ఈ ప్రక్రియ గురించి కేంద్రానికి చెందిన పనెల్కుకు కమిషనర్ వివరించారు. ఈనేపథ్యంలో ఈనెల 10న విడుదలైన ఫలితాల్లో విజయవాడ నగరపాలక సంస్థకు స్కోచ్ 'సిల్వర్' అవార్డు వరించింది.

మహిళా సాధికారత లక్ష్యంగా వైఎస్ఆర్ ఆసరా

డిప్యూటీ సిఎం నారాయణస్వామి



చెక్కు అందిస్తున్న మంత్రి నారాయణస్వామి

చెక్కు అందిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - విజయవాడ : మహిళా సాధికారత లక్ష్యంగా రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్‌శాఖా మంత్రి నారాయణ స్వామి అన్నారు. వైఎస్సార్ ఆసరా మూడవ విడత కార్యక్రమంలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏలూరు జిల్లా దెందులూరులో స్వయం సహాయక సంఘాల మహిళలకు బటన్‌నొక్కి ఆసరా నిధుల జమ చేశారు. ఈ కార్యక్రామాన్ని నగరంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి మంత్రి నారాయణ స్వామి, శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణువర్ధన్, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన లబ్ధిదారులకు చెక్కు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 3,21,170 మందికి రూ.276.79 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. డివ్యూటీ మేయర్లు బెల్లందుర్గ, ఆవుతు శ్రీశైలజ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అడపా శేషగిరి, బండి నాగేంద్రపుణ్యశీల పాల్గొన్నారు.

కృష్ణాజిల్లాలో చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగిన వైఎస్సార్ ఆసరా పథకం మూడవ విడతంఎ భాగంగా కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లాలో 31,336 స్వయం సహాయక బందాలలోని 3 లక్షల 7 వేల 498 మందికి రూ 297.04 కోట్లను చెక్కు రూపంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

కమ్యూనిస్టుల త్యాగాలతో

పెత్తందారుల ఆగడాలకు అడ్డుకట్ట

గుంటూరు బాపనయ్య వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - విజయవాడ : కమ్యూనిస్టుల త్యాగాలతో పెత్తందారుల ఆగడాలకు అడ్డుకట్టపడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని రాణిగారితోట సెంటర్లో సిపిఎం నేత, మాజీ ఎంఎల్‌ఎ గుంటూరు బాపనయ్య 45వ వర్ధంతి సభ ఆపార్టీ తూర్పు సిటీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ముందుగా బాపనయ్య చిత్రపటానికి శ్రీనివాసరావుతో పాటు పార్టీ రాష్ట కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తదితరులు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ డివిజన్ నాయకులు టి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మాకినేని బసవపున్నయ్య, చంద్ర రాజేశ్వరరావు, గుంటూరు బాపనయ్య తదితర కమ్యూనిస్టు నేతల నేతృత్వంలో చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా ఉధృతంగా ఉద్యమాలు సాగాయని, వాటి ఫలితంగానే నేడు అనేక మంది రైతులు ఫలసాయం పొందడంతోపాటు వ్యవసాయ కార్మికులకు పని, గిట్టుబాటు కూలి కల్పించడం వంటివి ఆచరణలోకి వచ్చాయని అన్నారు. అంతేగాక గ్రామాల్లో దళితులు, వ్యవసాయ కార్మికులపై భూస్వాముల వేధింపులు ఆగాయంటే ఆనాడు కమ్యూనిస్టులు చేసిన త్యాగా లేనని గుర్తుచేశారు. శ్రమ చేసేవారికి ఫలితం దక్కాలని, దున్నేవానికే భూమి ఉండాలని, సోషలిజం లాంటి కొత్త సమాజం రావాలని ఆకాంక్షించి

(మిగతా 6లో)



యాడ్ డిజైనర్ కావలెను

ప్రజాశక్తి దినపత్రికలో పనిచేసేందుకు అడ్వర్టయిజ్‌మెంట్ డిజైనర్ కావలెను

అర్హత : తెలుగు, ఇంగ్లీష్ భాషలలో కంపోజ్, ఫొటోషాప్, క్వార్క్ ఎక్స్‌ప్రెస్ లలో వర్క్ చేయగలగాలి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు : 94900 99212, 94900 99205

ప్రజాశక్తి భవన్

అమరారెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరుజిల్లా.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

ప్రజాశక్తి -తిరువూరు : మహిళలు అన్ని రంగాల్లో ముందున్నప్పుడే మహిళా సాధికారత సాధించిన ట్లు అవుతుందని సెయింట్ ఆన్స్ ఇంగ్లీ ష్ మీడియం ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రీతి, ముఖ్యఅతిథి దివ్య అన్నారు. తిరు వూరులోని సెయింట్ ఆన్స్ తెలుగు మీడియం పాఠశాలలో తిరువూరు ప్రజ్వల పరస్పర సహాయ, సహకార, పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా అభివృద్ధి కార్యక్రమం శనివారం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరపతి సంఘం ద్వారా రుణాలు తీసుకున్న రుణాలను సొంత అవసరాలకు ఉపయోగించుకుండా అధ్యాయం వచ్చే వన రులతో చిన్న చిన్న వ్యాపారం, చేతి వత్తి పనులు చేసుకుని ఆర్థికంగా అభి వృద్ది చెందాలన్నారు. ఈకార్యక్రమంలో పరపతి సంఘం కన్వీనర్ సైని, సూపీ రియర్ సిస్టర్లు జోష్న, సంధ్య పాల్గొన్నారు.

తెలుగు భాష ఉత్తమమైనది

- రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయబాబు

మాట్లాడుతున్న విజయబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రపంచంలో తెలుగు బాష లాంటి ఉత్తమమైన భాష మరొకటి లేదని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు తెలిపారు. స్థానిక చిట్టినగర్ కెఎల్ రావు నగర్‌లో గల రాకేష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో డైరెక్టర్ ఎన్.వి. రావు అధ్యక్షతన శనివారం తెలుగు పద్య తోరణము కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు, తెలుగు భాషా పండితులు, ఎస్ఏఎస్ కాలేజి విశ్రాంత ప్రిన్సిపాల్ వి.వి. సుబ్బారావు, ప్రముఖ కవి, రచయిత, ఉపన్యాసకులు డా. గుమ్మా సాంబశివరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో తెలుగు పద్య తోరణము కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగు భాష లాంటి ఉత్తమమైన భాష మరొకటి లేదని, ఏ శబ్దానైనా సరే పలుకగలగటం, రాయగలటం తెలుగులోనే సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎన్.వి. రావును పలువురు అభినందించారు. . ఎస్ఏఎస్ కాలేజీ విశ్రాంత ప్రిన్సిపాల్ వి.వి. సుబ్బారావు, ప్రముఖ రచయిత, కవి డా. గుమ్మా సాంబశివరావు, ప్రముఖ న్యాయవాది పిళ్ళా రవి, ఆర్.కె ఇండస్ట్రీస్ అధినేత రామకృష్ణ, పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కె. వాసుదేవరావు (వాసు), జి. ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల భవిష్యత్తు'పై అవగాహన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : విద్యా వ్యవస్థలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటికి అనుగుణంగా విద్యార్థులను అత్యున్నత సంస్థలలో విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాలని పలువురు వక్తలు అన్నారు. బ్లూమింగ్ డెల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో నగరంలోని హోటల్ నోవోటెల్‌లో శనివారం ' విద్యార్థుల భవిష్యత్తు' అనే అంశం పై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, అంతర్జాతీయ ప్రొఫెసర్లు పాల్గొన్నారు. తొలుత సబ్ కలక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ పాటశాల నుండి చక్కని ప్రణాళికతో చదవడంతోతో పాటు,నాణ్యత ప్రమాణాలు కలిగిన విద్యా సంస్థను ఎన్నుకోవాలని అన్నారు. స్కూల్ చైర్మన్ అట్లూరి విజయబాబు, బ్లూ మింగ్ డేల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్ సిమ్రాన్ కౌర్, మాంచెస్టర్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ వాసుదేవ, పలువురు పాల్గొన్నారు.

డ్రైనేజీలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్‌లోని బెజ్జాల మేడ సందులో రోడ్ పక్కన డ్రైనేజీ కాల్వలో పడి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటనపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. కొత్తపేటలోని లాలిమ్ బార్ అండ్ రెస్టారెంట్ పక్కన బోర్లగా ఓ వ్యక్తి తలభాగం డ్రైనేజీ నీటిలో పడి ఉంది. మాసిన గడ్డం, మెరూన్ కలర్ ఫుల్ హ్యాండ్ షర్ట్, చుక్కలు కల్గిన లుంగీ ధరించి ఉన్నాడు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గుర్తు తెలియని వ్యక్తిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధాన్యం సొమ్ము చెల్లించాలని రైతుల నిరసన

ప్రజాశక్తి - గంపలగూడెం : గత నవంబర్ డిసెంబర్ నెలలో ఆర్బికేల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసి నేటికీ ప్రభుత్వం ఒక్క పైసా కూడా జమ చేయలేదని కొత్తపల్లికి చెందిన రైతులు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ మేరకు గంపలగూడెంలో గల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షులు గువ్వల సీతారామరెడ్డి పాల్గొని మాట్లాడుతూ వెంటనే రైతులకు డబ్బు సమస్య చేయాలని డిమాండ్ చేశారు. పలు అంశాలను తెలియజేస్తూ సదర్ అధికారి సాయిశ్రీకి వినతిపత్రం అందజేశారు. దీంతో సాయిశ్రీ నగదు జమ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు

హాకర్స్ యూనియన్ సభ్యుడు మృతి

ప్రజాశక్తి-మైలవరం : మైలవరంకు చెందిన శ్రీ వెంకటేశ్వర హాకర్స్ యూనియన్ సభ్యుడు, సిఐటియు నాయకుడు బూదాటి. సుబ్బారావు (71)అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. యూనియన్ నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి, 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్. సుధాకర్,ఉపాధ్యక్షులు వేముల శ్రీనివా సరావు, హాకర్స్ యూనియన్ నాయకులు గంటా శివ, గంటా రాము, ఉన్నారు.

నూరు శాతం పన్నుల వసూలు

ప్రజాశక్తి-విజయవాడరూరల్ : పాతపాడు గ్రామ పంచాయతీలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయడం అభినందనీ యమని సర్పంచ్ దేవగిరి సుజాత అన్నారు. పంచాయతీ కార్యాలయం లో శనివారం సిబ్బంది ని ఆమె అభినందించారు. కార్యదర్శి చెన్నకేశవరావు విశేషంగా కష్టపడ్డారు చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఈఓఆర్ శేషగిరిరావులు ఘనంగా సత్కరించారు. 2022-23 కింద రూ. 9,88,081 లక్ష్యం కాగా, 100 శాతం వసూలు చేసినట్లు ఈఓ చెన్నకేశవరావు తెలిపారు.

నున్న హైస్కూల్ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) - 2023 ఫిబ్రవరి లో జరిగిన రాష్ట్ర స్థాయి పరీక్షా ఫలితాలలో నున్న హైస్కూల్ విద్యార్థులు 9 మంది ఎంపికైనట్లు పాఠశాల హెచ్.ఎం. వజ్రాల భూపాల్ రెడ్డి తెలిపారు. పళ్లపోతుల రాజేష్, పానకాల భవ్య శ్రీ, కాటూరి కారుణ్య, తోట శ్రీ సాయి గీతిక, బెజవాడ వరుణ్ తేజ, గాజుల సంధ్య,గుంటా ప్రణతి, బోటమ్ జ్యోష్ణి, కాసరెడ్డి హరిక లు ఎంపికయ్యారన్నారు. ఈ కార్య క్రమములో స్టాఫ్ సెక్రెటరీ కె.కోటేశ్వర రావు ,ఫస్ట్ అసిస్టెంట్ రవి ప్రసాద్ , శ్రీనివాసరావు, మనోహర్ కుమార్, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా తీర్మానం చారిత్రాత్మకం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రాష్ట్రంలో ఉన్న దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం తీయడం చారిత్రాత్మక నిర్ణయం అని రెడ్డిగూడెం వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే అప్పటి కేంద్ర ప్రభుత్వం పెండింగ్ లో పెట్టడం వలన సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. దీంతో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తండ్రికి తగ్గ తనయుడుగా దళిత క్రైస్తవుల సమస్యలు, బాధలను తెలుసుకొని వారికి అండగా ఉండేందుకు, మతం మారితే కులం ఎలా మారుతుందనే విషయం అధ్యయనం చేయడం ద్వారా సీఎం జగన్మోహన్ రెడ్డి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయమన్నారు.

'శ్రీవిద్యా' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-నందిగామ : ఇటీవల విజయవాడ పివి సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రతిభా పాటవ పోట ీలలో నందిగామ డివిజన్ కు చెందిన శ్రీ విద్యా విద్యార్థులు వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచారు. క్విజ్ పోటీలో ఎం. మురళీధర్ రెడ్డి స్టోరీ టెల్లింగ్ లో ఎం. వర్షిత, వ్యాసరచనలో ఎన్ ప్రజ్ఞలు ప్రథమ స్థానాలతో బహుమతులు సాధించారు. ఏప్రిల్ నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ కందుల మల్లికార్జునరావు, ఏఓ మేకల సీతా రామ ప్రసాద్ , ప్రిన్సిపాల్ చిన్న జోష్ ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు అభినందించారు.

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని జింకలపాలెంలో తెలుగు, ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను స్థానిక విద్యాశాఖ అధికారి బి సోమశేఖర్ నాయక్ సాధారణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల పనితీరు, విద్యాబోధన, విద్యార్థుల ప్రతిభ, మధ్యాహ్నం భోజన పరిస్థితులు పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు బోధన గురించి ఉపాధ్యాయులకు మెళకువలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

29న వేలం పాటలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి వారి దేవస్థానంలో షామియాన(టెంటు హౌస్), పొంగల్ షెడ్ నడుపుకొను లైసెన్సుకు ఈనెల 29 దేవదాయ శాఖ అధికారుల సమక్షములో దేవస్థాన ప్రాంగణములో సీల్డు టెండరు-కం-బహిరంగ వేలంపాట నిర్వహిస్తుందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె నాగరాజు తెలిపారు.

కల్వర్టు పనుల పరిశీలన

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల గ్రామంలో 6వ సెగ్మెంట్ పరిధిలో మండల పరిషత్ నిధులతో జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులను బీఎస్పీ ఎంపిటిసి బజ్జి ఉదయ్ కిరణ్ శనివారం పరిశీలించారు. 6వ సెగ్మెంట్ పరిధిలో కల్వర్టులు, అంబేద్కర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణానికి మండల పరిషత్ నిధులు 12 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ప్రస్తుతం కల్వర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అంబేద్కర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినులు మల్లిమొగ్గల శ్రీపూజిత, దారం హసిని 5న జరిగిన నేషనల్ లెవెల్ స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. మిగిలిన విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకుని పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ విద్యార్థులకు ఎన్ఎమ్ఎమ్ఎస్ స్కాలర్‌షిప్ సాధించుటలో శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు జి ప్రభాకర్, కె సంజయ్, సిహెచ్ సతీష్, విజయలక్ష్మీలను సహచర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఎమ్ఈవో పుష్పలత స్కాలర్‌షిప్ సాధించిన విద్యార్థులకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : గత నెల ఫిబ్రవరి 20 వ తేదీన (ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్) ఎన్టీఆర్ జిల్లా కమిటీలు ఆధ్వర్యంలో 10వ తరగతి మోడల్ పరీక్షను విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈమోడల్ పరీక్షలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మండల స్థాయిలో వచ్చిన వారికి స్కూల్ ఫస్ట్, సెకండ్ వచ్చిన వారికి బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమం జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని ఉన్నా జె ఆర్ సి జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించారు. మండలంలోని ఫస్ట్ వచ్చిన చేగు స్కూల్ విద్యార్థి విగ్నేశ్వర్, సెకండ్ చేగు స్కూల్ విద్యార్థి భాను కిరణ్, థర్డ్ ప్రైజ్ - నారాయణ స్కూల్ విద్యార్థి తిక్షనకు పాఠశాల వారిగా ఫస్ట్, సెకండ్ వచ్చిన విద్యార్థులకు కూడా బహుమతులను అందజేశారు. జె ఆర్ సి విద్యాసంస్థల కరస్పాండెంట్/ సెక్రెటరీ పెనుగొండ రాజీవ్, చైర్మన్ రంగాపురం నరసింహారావు, యూటీఎఫ్ జిల్లా నాయకులు కష్టయ్య, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్ శ్రీనివాస్ మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్. సి.హెచ్ శ్రీనివాస్, జగ్గయ్యపేట మండల అధ్యక్షుడు రాజు, మండల కార్యదర్శి ఎన్.ప్రణయతేజ, ఐద్వా మహిళా సంగం డివిజన్ కార్యదర్శి ఎస్.నాగమణి పాల్గొన్నారు.

దుకాణదారుల ఆందోళన

- షాపుల అద్దెలు తగ్గించాలని డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో గత ఏడాది క్రితం కనకదుర్గానగర్‌లో నిర్మించిన దుకాణ నిర్వాహకులు శనివారం ఆందోళనకు దిగారు. దేవస్థానం అధికారుల తీరుపై కనకదుర్గానగర్‌లో గత మూడు రోజులుగా దుకాణాలు మూసివేసి నిరసన వ్యక్తం చేస్తున్నా దేవస్థానం అధికారులు పట్టించుకోకపోవటంతో ఆందోళన శనివారం ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో సురేష్ అనే దుకాణదారుడు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం చేశాడు. దీంతో తోటి దుకాణదారులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో దుకాణదారులను దుర్గగుడి పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు పరామర్శించి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. దుకాణదారుల సమస్యలను సామరస్య వాతావరణంలో పరిష్కరించే దుకు పాలకమండలి కృషి చేస్తుందని చైర్మన్ కర్నాటి రాంబాబు చెప్పారు.

గుంటూరు బాపనయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

గుంటూరు బాపనయ్య 45వ వర్ధంతి కార్యక్రమాలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం జరిగాయి. కోడూరు : కోడూరులోని గొల్లపాలెం రోడ్డులోని మార్క్సిస్టు విజ్ఞాన కేంద్రం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గుంటూరు బాపనయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పార్టీ కోడూరు మండల కార్యదర్శి పాలకుర్తి మోహన్‌రావు, మండల నాయకులు ఆవుల బసవయ్య, కొప్పనాతి తాతయ్య, బత్తిన రాజగోపాల్ రావు, లింగం వేణు, సిహెచ్ దేవదేవినమ్మ, కమ్యూనిస్టు పార్టీ అభిమానులు తమ్మ రత్తయ్య, చంద్ర ప్రసాద్, నక్క రాజు నివాళులర్పించారు. **ఉయ్యూరు :** పట్టణంలోని ఎస్టీ కాలనీలో బాపనయ్య చిత్రపటానికి సిపిఎం ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్, నాయకులు బిట్ర పెద్ద దుర్గారావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నాయకులు బెట్రా శ్రీనివాసరావు, గణేష్ కీర్తి తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** నీతీ నిజాయితీలతో శాసన సభ్యులుగా సాధారణ జీవితం గడుపుతూ పేదల ఎమ్మెల్యేగా గుంటూరు బాపనయ్య ఖ్యాతి పొందారని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో బాపనయ్య 45వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తొలుతగా చిత్రపటానికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఎం నాయకులు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, శీలం నారాయణరావు, వెనిగళ్ల వసంతరావు, సీఐటీయూ జిల్లా నాయకురాలు పరుచూరి ధనశ్రీ మాట్లాడారు. నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి మహోన్నతమైన పోరాట యోధుడిగా, ఉత్తమ కమ్యూనిస్టుగా ఎదిగిన గుంటూరు బాపనయ్య జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. బాపనయ్య ఆధ్వర్యంలో చల్లపల్లి జమిందారు వ్యతిరేక భూ పోరాటాలతో ఈ ప్రాంత పేద పేద ప్రజలు భూ యజమానులుగా మారారని వివరించారు. మండల కమిటీ సభ్యులు మేడేపల్లి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ సాంబయ్య, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా కార్యకర్తలు పాల్గొన్నారు. **గుడివాడ :** జమీందారీతనాన్ని వ్యతిరేకిస్తూ, రైతులకు అండగా ఉంటూ అనేక ఉద్యమాలను చేపట్టి పేద ప్రజలకు అండగా నిలిచిన కామ్రేడ్ గుంటూరు బాపనయ్య మార్గంలో పయనిచాలని సిపియం నాయకులు ఆర్‌సిపి రెడ్డి, మురాల రాజేష్‌లు అన్నారు. గుడివాడలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రజిని, అరుణ, సమరం తదితరులు పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** తోట్లవల్లూరులోని రిక్షా స్టాండ్ సెంటర్‌లో బాపనయ్య చిత్రపటానికి సిపిఎం నాయకుడు జుజ్జువరపు యోసేపు, మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, యేమినేని లెనిన్ బాబు, స్థానిక సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

చల్లపల్లిలో


గుడివాడలో

కోడూరులో

తోట్లవల్లూరులో

ఉయ్యూరులో

కూలీలకు పెద్దఎత్తున ఉపాధి పనులు

పమిడిముక్కల ఎంపిడిఒ సుధాప్రవీణ్

ప్రజాశక్తి-పమిడిముక్కల

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పెద్దఎత్తున పనులు కల్పిస్తున్నామని పమిడిముక్కల మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధా ప్రవీణ్ అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పనులపై శనివారం జరిగిన సోషల్ ఆడిట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పమిడిముక్కల మండలంలో ఉపాధి పనులు చేయిస్తున్నామన్నారు. పమిడిముక్కల ప్రాథమిక పాఠశాలలో పెద్దఎత్తున మొక్కల పెంపకాన్ని చేపట్టామన్నారు. మేడూరు, లంకపల్లి, మంటాడ, కృష్ణాపురం తదితర గ్రామాల్లో రోడ్ల వెంబడి మొక్కలను నాటించి సంరక్షణ చర్యలు చేపట్టామన్నారు. ముళ్ళపూడి, అమీనాపురం, మంటాడ, కృష్ణాపురం తదితర గ్రామాల్లో మొక్కల సంరక్షణ చర్యలను పగడ్బందీగా చేపట్టామన్నారు. ఎపిఒ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పమిడిముక్కల మండలంలో ఉపాధి పథకం ద్వారా పనులు పెద్దఎత్తున చేపట్టామన్నారు. కూలీలు పెద్దఎత్తున ఈ పనుల్లో పాల్గొంటూ ఉపాధి పొందుతున్నారని వివరించారు.

ఎన్‌సిసి పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు 'పునీత్ సాగర్ అభియాన్'లో భాగంగా సముద్ర తీరాలను శుభ్రంగా ఉంచాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్‌సీసీ విద్యార్థులు శనివారం మంగినపూడి బీచ్ వద్ద సముద్ర తీరాల వెంబడి ఉన్నా చెత్తాచెదారంతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. 16వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ సంసర్ సింగ్ మాట్లాడారు. బీచ్‌లో చెత్తను వేయడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, పర్యావరణానికి జరిగే నష్టం వంటి విషయాలపై నేటి సమాజానికి అవగాహన కల్పించడం ఎంతో మంచిదన్నారు. నీటి వనరుల సంరక్షణ దినచర్యలో భాగంగా చేసుకోవడం పరిశుభ్రంగా ఉంచుకోగలమని అసోసియేట్ ఎన్.సి.సి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ డి.రామశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా యూనివర్సిటీ విద్యార్థులతో పాటు మచిలీపట్నంలోని నిర్మల, సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలోని ఎన్‌సీసీ విద్యార్థులు, ఎన్‌సీసీ అధికారులు, పిఐ స్టాఫ్ పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో విద్యుత్ సదుపాయం ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలో పేదలకు అందజేసిన జగనన్న కాలనీ లేఔట్‌లో కొత్తగా విద్యుతీకరణ ప్రారంభోత్సవంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కోడూరు మండలం పాలకాయతిప్ప గ్రామంలో గత మూడు రోజులుగా మత్స్యశాఖ అధికారులు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాంసకృతులకు ధీటుగా చేపల ఉత్పత్తిని పెంపొందించటానికి 30 మంది మహిళలకు రూ.300 పారితోషికం ఇచ్చి వారికి చేపల వంటకాలపై శిక్షణ ఇచ్చారు. సర్టిఫికెట్లను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు జెడ్పీటీసీ సభ్యుడు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, పరిసే మాధవరావు, కొండవీటి వెంకటనారాయణరావు, ముద్దినేని చందర్రావు, పలువురు గ్రామపంచాయతీ సర్పంచులు, అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సింహాద్రి రమేష్‌బాబు

30 కల్లా పంట నష్టం అంచనాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల సంభవించిన వివిధ పంట నష్టం అంచనాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన తన చాంబర్లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలసి జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయం, పశు సంవర్ధక, హార్టీకల్చర్, మత్స్య రంగాలకు సంబంధించిన సమస్యలపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల 6,850 హెక్టార్లలో వివిధ పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనాల ద్వారా తెలిసినట్లు తెలిపారు. పూర్తి పంట నష్టం అంచనా వేసేందుకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలలో ఎన్యూమరేషన్ టీమ్లను ఏర్పాటు చేశామన్నారు. నూర్పిడికి అనుకూల పరిస్థితులు లేవని, ధాన్యం సేకరణ సమయాన్ని పొడిగించాలని రైతుల తరపున వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు కలెక్టర్‌ను అభ్యర్థించారు. అనంతరం పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాల అవగాహనపై పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖాధికారిణి ఎం.విజయభారతి, ఉప సంచాలకులు ఎస్ వైవీఎస్ మనోహరరావు, జిల్లా మత్సశాఖాధికారి ఎన్.శ్రీనివాసరావు, జిల్లా ఉధ్యానవనశాఖాధికారి జ్యోతి, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

మత్తుకు యువత దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రిసోర్స్ పర్సన్ గర్రే శంకర్రావు సూచించారు. భారత ప్రభుత్వం వారి మాదక ద్రవ్యాల దుర్వినియోగ నివారణ జాతీయ, రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం స్థానిక యుటిఎఫ్ హాలులో విభిన్న ప్రతిభావంతుల, టి.జి, వయోవద్ధుల సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, డ్రగ్ డిఎడిక్షన్ సెంటర్ కౌన్సిలర్లు, ఈ రంగంలో పని చేస్తున్న ఎన్‌జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతుల, టి.జి, వయోవద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాల ఆదేశాలతో నాలుగు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రగ్ డిఎడిక్షన్ సెంటర్లో పని చేస్తున్న కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకాలు

ప్రజాశక్తి-గన్నవరం

ఆసరా పథకం ద్వారా ఉంగుటూరు మండలంలో 1081 డ్వాక్రా గ్రూపులలోని 10827 మంది డ్వాక్రా అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో మూడవ విడతగా రూ.10.08 కోట్ల మొత్తాన్ని జమ చేసిన సందర్భంగా శనివారం ఉంగుటూరులో డ్వాక్రా మహిళలు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడారు. ఎ.పి.యం. సాంబశివరావు మాట్లాడారు. **గుడివాడ :** స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ విభాగం అధ్వర్యంలో అసెంబ్లీలో దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బిల్లును స్వాగతిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ నాయకులు వెంపటి సైమాన్ మాట్లాడారు. ఏలేటి జోషి, మావెళ్ళ, ఎలిషా, కొంగల దిలీఫ్, పసలాది శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి : సారథి

ప్రజాశక్తి-ఉయ్యూరు

క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని పెనమలూరు ఎమ్మెల్యే కేపీ సారథి అన్నారు. స్థానిక హోసన్న మందిరంలో శనివారం ఏర్పాటుచేసిన నియోజకవర్గ పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. శ్మశాన వాటికలకు స్థలం, కమ్యూనిటీ హోళ్ల నిర్మాణం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సారథికి నిర్వాహకులు ఈ సందర్భంగా వినతి పత్రం అందజేశారు. పార్టీ తరపున సమాధుల స్థలం ఏర్పాటు చేస్తామని సారథి హామీ ఇచ్చారు. నగరపంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, నియోజక వర్గ పాస్టర్ల అధ్యక్షుడు జాన్స్, ఉయ్యూరు మండల పాస్టర్ అధ్యక్షుడు మాచవరపు రాజేశ్, కంకిపాడు మండల అధ్యక్షుడు స్టీఫెన్, పెనమలూరు మండల అధ్యక్షుడు పి. డానియేల్ మూడు మండలాలకు చెందిన 200 మంది పాస్టర్లు పాల్గొన్నారు.

చిన్నాపురం సర్పంచ్ సేవాభావం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మచిలీపట్నం మండలం చిన్నాపురం గ్రామానికి చెందిన మురాల శివనాగమల్లేశ్వరరావు(కాకాని) ఇటీవల క్యాన్సర్‌కి గురయ్యాడు. చిన్నాపురం సర్పంచ్ గోపాలరావు, ఫ్రెండ్స్ సహాయంతో ఆర్థిక సాయంగా రూ.26,500 మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం బాధితునికి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు రాజులపాటి సత్యనారాయణ, పెరవలి సత్యనారాయణ, పలగాని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణపై బిజెపి వైఖరి తెలపాలి

చల్లపల్లి : ఎస్సీ వర్గీకరణ విషయంలో బిజెపి ప్రభుత్వం తన స్పష్టమైన వైఖరి తెలపాలని మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం చల్లపల్లిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబట్టత కల్పించాలని కోరారు. కర్ణాటక అసెంబ్లీలో వర్గీకరణపై తీర్మానం చేసి అఖిలపక్షం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి బసవరాజు బొమ్మైకు ధన్యవాదాలు తెలిపారు. కొల్లూరి బసవ, పేటేటి ప్రభాకరరావు, బీడెల్లి మరియా కుమార్, కొక్కిలిగడ్డ నవీన్, కొక్కిలిగడ్డ సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నిరాహార దీక్ష

గుడివాడ : 30వ వార్డు ధనియాలపేట రోడ్లు డ్రైనేజీ వ్యవస్థలు సరిగ్గా లేక ఈ ప్రాంత ప్రజలు అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కొడాలి నాని ఈ ప్రాంత అభివద్ధికి ఒక రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం దారుణమని టిడిపి పట్టణ అధ్యక్షులు దింట్యాల రాంబాబు మండిపడ్డారు. అవార్డు టిడిపి ఇంచార్జ్ నాగరాజు, దేవాది నాగేశ్వరరావులు వార్డులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం ఒక్క రోజు నిరసన దీక్ష చేపట్టారు. పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసేవి మురళీ మాట్లాడారు. ఈముల్లపూడి రమేష్‌చౌదరి, యార్లగడ్డ సుధారాణి తదితరులు పాల్గొన్నారు

జ్ఞాన సుందరికి డాక్టరేట్

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం మండలం గణప వరం గ్రామానికి చెందిన ఉన్నవ జ్ఞాన సుందరి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈమె మానవ హక్కులు, బాల్యవివాహాలు జరుగుతుంటే అడ్డుకున్నారు. అభాగ్యులకు అండగా ఉంటూ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేస్తున్నారు. ఆసియా వేదిక్ కల్చరల్ అకాడమీ కర్ణాటక వారు ఈమె చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ బిరుదుతో సత్కరించారు.మైలవరం పరిసర ప్రాంత వాసులు ఆమెకు డాక్టరేట్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర సీతక్కగా పిలవబడే జ్ఞాన సుందరి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని,మరెన్నో పదవులు పొందాలని, పలువురు కోరుతున్నారు.

ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రార్థనా మందిరాలు, ముస్లీమ్ నివాసిత ప్రాంతాలలో ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లీమ్, మైనార్టీలకు కల్పించవలసిన ప్రత్యేక సదుపాయాల పై శనివారం నగరంలోని కలెక్టరేట్ పింగళివెంకయ్య స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, ముస్లీమ్ మతపెద్దలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో ప్రార్థన మందిరాలైన మసీదులు, దర్గాల వద్ద అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్‌కలెక్టర్ అదితి సింగ్, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, నందిగామ, తిరువూరు ఆర్‌డివోలు ఏ రవీంద్రరావు, వైవి ప్రసన్నలక్ష్మి, జిల్లా మైనారిటి వెల్ఫేర్ ఆఫీసర్ సంఝున్నీసా బేగం, డిఎస్‌వో పి.కోమలి పద్మ, జిల్లా వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ ఖాజామస్తాన్ ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ డివి రమణ, ముస్లీమ్ మత పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రశంసించిన ఎంఎల్‌సి

ప్రజాశక్తి - గంపలగూడెం : తిరువూరు సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన బాలోత్సవంలో గంపలగూడెం-తోటములకు చెందిన శ్రీ సరస్వతి విద్యాలయం నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొని ప్రతిభకనబరిచారు. ఈ విషయమై కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు సరస్వతి విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా పాఠశాల డైరెక్టర్ ఎర్రమల వెంకటరెడ్డి లక్ష్మణరావుకు కతజ్ఞతలు తెలిపారు

పేదల కోసం జీవితాన్ని త్యాగం చేసిన బాపనయ్య

- వర్థంతి సభల్లో సిపిఎం నేతలు

ప్రజాశక్తి-విజయవాడ : సిపిఎం నేత గుంటూరు బాపనయ్య 45 వర్థంతి కార్యక్రమం 24వ డివిజన్ కస్తూరిబాయిపేటలో శనివారం జరిగింది. ముందుగా బాపనయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావుతో పాటు స్థానిక నాయకులు పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి తన జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శ కమ్యూనిస్టు గుంటూరు బాపనయ్య అని కొనియాడారు. కేంద్రంలోని మోడీ అనుసరిస్తున్న కార్పొరేటీకరణ, మతోన్మాద విధానాలు, రాష్ట్రంలోని వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న భారాలకు వ్యతిరేకంగా పోరాడటమే బాపనయ్యకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎమ్మెల్సీగా గెలిచి పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణ, కార్యదర్శివర్గ సభ్యులు కాజా సరోజ , నాయకులు కాజా గురుమూర్తి, బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ప్రజా సేవకులుగా గుంటూరు బాపనయ్య పలువురు మదిలో గుర్తుండిపోతారని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు అన్నారు. శనివారం గుంటూరు బాపనయ్య 45వ వర్థంతి అలాగే పశ్చిమ నగర సిపిఎం సీనియర్ నాయకులు నాగోతి బాబురావు ప్రథమ వర్థంతి కార్యక్రమాలు వన్‌టౌన్ మోటూరి హనుమంతరావు శ్రామిక భవన్‌లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు, ఐద్వా పశ్చిమ నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు పశ్చిమ నగర కార్యదర్శి ఈ.వి. నారాయణ పాల్గొని తొలుతగా గుంటూరు బాపనయ్య, నాగోతి బాబూరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బోయి సత్యబాబు, కోట కళ్యాణ్ మాట్లాడుతూ గుంటూరు బాపనయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడుసార్లు శాసనసభ్యునిగానూ, ఒకసారి శాసన మండలి సభ్యునిగాను పనిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి. రాజు, జి. సుబ్బారెడ్డి, ఎం. శ్రీను పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ :**పటమట లంక సీపీఎం పార్టీ అధ్వర్యంలో గుంటూరు బాపనయ్య 45 వ వర్థంతి శనివారం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి డి. రవీంద్ర అధ్యక్షత వహించారు వి.గురుమూర్తి పూలమాలవేసి నివాళులర్పించారు నగర నాయకులు, సిఐటియు అధ్యక్షులు వి.బి రాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వరరావు, కన్న బాబ్జి, బిల్డింగు వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌కె కరీముల్లా, రాంబాబు, మల్లికార్జున రావు, డివైఎఫ్ఐ నాయకులు నోహిత్ కష్ణ, ఎ.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ :** గుంటూరు బాపనయ్య వర్థంతి సింగ్‌నగర్‌లోని 58వ డివిజన్ కష్ణాహెూటల్ సెంటర్ వద్ద జరిగింది. ముందుగా బాపనయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కే, శ్రీదేవి, సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి, రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కే.దుర్గారావు, ఎం, సీతారాములు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు సిహెచ్, శ్రీనివాస్, ఎస్ కే, పీరు సాహెబ్, ప్రజా సంఘాల నాయకులు ఎస్కే, నిజాముద్దీన్ యు, శివలింగేశ్వరరావు,డి, స్టీఫెన్ బాబు, రామాంజనేయులు, పి సాంబిరెడ్డి ఎం ఎన్ పాత్రుడు, సుందర రామరాజు, టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ 24వ డివిజన్‌లో...

పటమటలో...

సింగ్‌నగర్‌లో...

భవానీపురంలో...

'చలో ఢిల్లీ' కరపత్రాల పంపిణీ

జగ్గయ్యపేటలో...

ప్రజాశక్తి - భవానీపురం : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏపిల్ 5వ తేదీన తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ. వెంకటేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం భవానీపురం చర్చి సెంటర్ వద కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని కోరుతూ ఏప్రిల్ 5వ తేదీ ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి ఇ.వి. నారాయణ, సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్షులు వెంకట్రావు (చౌదరి), నాయకులు ఎస్. సుబ్బారెడ్డి, సి.హెచ్. దాసు, బాజీ, శ్రీను, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పి. వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం తేవాలని కోరుతూ ఏప్రిల్ 5 న ఢిల్లీలో జరిగే కార్మిక కర్షక పోరాట ప్రదర్శనను జయప్రదం చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. సిహెచ్. శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్మికులు, ముఠా కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, కషి విజ్ఞాన కేంద్రం కాంటాక్ట్ కార్మికుల గ్రూప్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా చలో ఢిల్లీ గోడపత్రిక విడుదల చేశారు. సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్ ప్రణయ్ తేజ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోట కష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వీరులపాడు :** మండలంలో వీరులపాడు గ్రామంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. కౌలు రైతు సంఘం నాయకులు చాటల్ రవి, సిఐటియు నాయకులు గడ్డం ప్రభాకర్ పాల్గొన్నారు

కన్నీరు

ఇటీవల కురిసిన అకాల వర్షాలతో అన్నదాతలు నిండా మునిగిపోయారు. ఉపరితల ద్రోణి కారణంగా కురిసిన ఈ వర్షాలతో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రబీ పంటలు దెబ్బతిన్నాయి. ఈదురు గాలులకు మామిడికాయలు రాలిపోయాయి. మొక్కజొన్న వాలిపోయింది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పంటలు పండించేందుకు పెట్టుబడిగా చేసిన అప్పులు ఏ విధంగా తీర్చాలో తెలియక తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న రైతులకు అకాల వర్షాలు శాపంగా మారాయి. పంటలు చేతికొచ్చే సమయంలో రైతులకు ఈ వర్షాలు కన్నీరు మిగిల్చాయి.

ఖరీఫ్‌లో వరి పంట కోతల సమయానికి మాండూస్ తుపాను కారణంగా వోదులు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆ నష్టం నుండి రబీలోనైనా గట్టెక్కుదామనుకున్న రైతలను అకాల వర్షాలు దెబ్బతీశాయి. కృష్ణాజిల్లాలో రబీ పంటలకు తీవ్ర నష్టం కలిగించాయి. రబీలో సాగుచేసిన మినుము, పెసర, వేరుశెనగ, మిర్చి, కూరగాయలు, ఉద్యానవన పంటలైన టమాట, బీర, సొర, దోస లాంటి తీగపాదు పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. మినుము పంట పూర్తిగా నానిపోయి మొక్క వచ్చే పరిస్థితి ఏర్పడింది. మినుప కాడ నీట మునిగి మినుములు ఉబ్బిపోయాయి. ఉయ్యూరు మండల పరిధిగ్రామాల్లో అరటి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పెదఓగిరాల, గండిగుంట, ఆకునూరు గ్రామాల పరిధిలో వాణిజ్య పంటలు నేలవాలాయి. అరటి చెట్లు గెలలు వేస్తున్న సమయంలో గాలులకు నేలకొరిగి రైతులకు నష్టం కలిగించింది. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలో వర్షాలు, ఈదురుగాలకు కల్లాల్లో రైతులు ఆరబోసిన మిర్చి, మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులు నష్టానికి గురయ్యారు. ఎకరా మిర్చి సాగుకు రూ.1.25 లక్షలు, మొక్కజొన్నకు రూ.35 వేలు, మినుముకు రూ.35 వేల వరకు రైతులు పెట్టుబడి పెట్టారు. కానీ అకాల వర్షాల కారణంగా ఇప్పటికే మిర్చి కోతలు కోసి, కల్లాల్లో ఆరబెట్టిన పంట తడిసి ముద్దయింది. కల్లాల్లో ఉన్న మిర్చిని కాపాడుకునేందుకు రైతులు పట్టాలతో ఉరుకులు పరుగులు పెట్టారు. అయినా ఫలితం లేకుండాపోయింది. కొన్నిచోట్ల కప్పిన పట్టాలు ఈదురు గాలులతో ఎగిరిపోయి పంట తడిసిపోయింది.

విక్షణం

అంతేగాక రైతులకు పట్టాలు అందుబాటులో లేకపోవడంతో ఆరబోసిన మిర్చిలోకి వర్షం నీరు చేరింది. తడిసిన మిర్చి రంగు మారుతుందని, ధర కూడా పూర్తిగా పడిపోయి మార్కెట్లో రూ.5 వేలు కూడా ధర పలకదని రైతులు ఆందోళన చెందుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కళ్ల ముందే పంట తడిసిపోతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. మొక్కజొన్న కంకి ఎక్కువ శాతం లేత దశలోనే ఉంది. వర్షాల కారణంగా పంట ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది. మొక్క జొన్న కండెలు ముదురుతున్న తరుణంతో రైతులకు ఎదురుదెబ్బ తగిలింది. విజయవాడ రూరల్, ఎ.కొండూరు, విస్సన్నపేట, రెడ్డిగూడెం, మైలవరం, తిరువూరు తదితర మండలాల్లోని మామిడి రైతులకు తీరని నష్టం వాటిల్లింది. మరికొన్ని రోజుల్లో మామిడి కాయలను కోసి మార్కెట్‌కు తరలించేందుకు రైతులు సిద్ధమవుతుండగా, ఒక్కసారిగా ఈదురు గాలులు వీచాయి. దీంతో కోతకు వచ్చిన మామిడికాయలు నేలరాలి రైతులకు లక్షలాది రూపాయల మేర నష్టం వాటిల్లింది. కానీ ఇప్పటివరకు ఏ అధికారీ పంటల నష్టాన్ని అంచనా వేసిందిలేదు. కనీసం సర్వేకు సైతం ఉపక్రమించిందిలేదు. గతంలో సబ్సిడీపై టార్పాలిన్ పట్టాలను అందించిన ప్రభుత్వం ఈసారి అందించలేదు. దీంతో రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు పట్టాల కోసం దుకాణాల వద్దకు పరుగులు తీయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉంది. తక్షణమే అధికార యంత్రాంగం ద్వారా పంటల నష్టం వివరాలను సేకరించి బాధితులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- ఎం.బి.నాథన్

మసీదుల వద్ద మౌలిక వసతులు : కలెక్టర్ ఆదేశం

కలెక్టర్ పి.రంజిత్‌భాషతో మాట్లాడుతున్న ముస్లిములు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రంజాన్ పవిత్ర మాసం ముస్లిములు భక్తి శ్రద్ధలతో జరుపుకునేందుకు మసీదుల వద్ద శానిటేషన్, తాగునీరు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9963478976 కు ఫోన్ చేయాలని కలెక్టర్ సూచించారు. శనివారం కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాల్లో ముస్లిమ్ మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మసీదు సంబంధిత అధికారులు సందర్శించి శానిటేషన్, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలపై తనిఖీలు నిర్వహించాలని, ఇందుకోసం ప్రొఫార్మా డిజైన్ చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ మహ్మద్ రుహుల్లా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వ పరంగా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. డీఎస్పీ మాసూమ్ బాషా మాట్లాడుతూ అన్ని మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సిలారాదా, జామియా మసీదు అధ్యక్షులు తదితరులు జిల్లా కలెక్టర్ ను, ఎమ్మెల్సీని శాలువలతో సత్కరించారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ శాఖాధికారి షంసున్నీసా, డిఎం అండ్ హెచ్ డా. గీతాబాయి, ఆర్డీఓలు ఐ. కిషోర్, విజయకుమార్, డిపిఒ ఎస్ వి నాగేశ్వరనాయక్, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నిరోధించాలి

క్రమం తప్పకుండా వాహన చోదకులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం తన చాంబర్‌లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, లారీలు, ట్రాక్టర్లు ద్వారా గత ఫిబ్రవరి నెలలో 65 రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. పెనమలూరు హైవే వద్ద రద్దీ సమయాల్లో ఇసుక లారీలను అనుమతించకుండా అందుకు ప్రత్యేక సమయాలను కేటాయించాలన్నారు. మచిలీపట్నంలో ప్రధాన రహదారులపై పశువులు సంచరించకుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనరు సూచించారు. జిల్లా రవాణాధికారి సీతాపతి, డీఎస్పీ రమేష్ బాబు, మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజు, డిఎంఅండ్ హెచ్ జి.గీతాబాయి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు : జెసి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత అధికారులను ఆదేశించారు. శనివారం మచిలీపట్నంలోని గాదెల్లి కళ్యాణ మండపంలో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. తొలుత డిఈఓ తాహెరా సుల్తానా పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టరుకు నివేదిక సమర్పించారు. ఏప్రిల్ 3 నుండి 18వ తేదీ వరకు జరిగే పరీక్షలకు జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 19,935 మంది, ప్రైవేట్ విద్యార్థులు 2,501 మంది మొత్తం 22,436 మంది పరీక్షలకు హాజరుకానున్నారని పేర్కొన్నారు. వీరిలో బాలురు 12,048 మంది, 10,388 మంది బాలికలు, వీరి కోసం జిల్లావ్యాప్తంగా 143 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 143 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, 143 మంది శాఖాపరమైన అధికారులను నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ దేవీద్ రాజు, డైట్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ డీఈఓ గుడివాడ ఏ. రవిప్రకాష్, జిల్లా కామన్ ఎగ్జామ్ బోర్డ్ సెక్రటరీ ఎండీ మెమెన్, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ ఎండీ జకీర్ పాల్గొన్నారు.

రోడ్డుపై బురద లేకుండా చూడాలి :ఎంఎల్‌ఏ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం దళితవాడలో ఇటీవల మరణించిన తిరివీధి ఏసు కుటుంబాన్ని పరామర్శించేందుకు శనివారం అక్కడకు వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ ఒక రోడ్డుపై బురద ఉండటం, దానిలోనే జనాలు నడపడం గమనించారు. వెంటనే కారు రోడ్డు పక్కన నిలిపి కిందకు దిగారు. ఫోన్ తీసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కార్యదర్శికి ఫోన్ చేసి వెంటనే దళితవాడకు రమ్మని ఆదేశించారు. అధికారులు పుటాహుటీన అక్కడకు వెళ్ళగా బురదమయంగా మారిన రోడ్డు చూపించి గన్నవరం పట్టణంలో ఈ విధంగా రోడ్డు ఉంటే స్థానికంగా ఉన్న ప్రజలు ఏ విధంగా రాకపోకలు సాగిస్తారని ప్రశ్నించారు. తక్షణమే కంకర డస్ట్ బురద కనపడకుండా రోడ్డుపై పరచాలని ఆదేశించారు. అధికారులు కూడా వెంటనే చేయిస్తామని చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజల ఇబ్బందులను పరిష్కరించడంలో వంశీ ముందుంటారని దీనిబట్టి రుజువైందని దళితవాడకు చెందిన పెద్దలు పేర్కొన్నారు. ఎమ్మెల్యే వంశీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

అధికారులతో మాట్లాడుతున్న డాక్టర్ వంశీ

పంచాయతీ కార్మికులకు రూ.15వేల వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఏపి గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పోలినాయుడు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఉంగుటూరు మండలం గండిగుంట గ్రామపంచాయతీకార్మికులతో శనివారం ఆయన మాట్లాడారు. జీవో 57 ప్రకారం పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాల్సివుండగా అమలు చేయకుండా కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తుండటం సరికాదన్నారు. పంచాయతీ ఆదాయంలో 50 శాతం పంచాయతీ కార్మికులకు ఖర్చు పెట్టాలని జీవోలో సమగ్రంగా ఉన్నప్పటికీ కార్యదర్శి అమలు చేయడం లేదన్నారు. పంచాయతీ కార్మికుల కనీస వేతనం అమలు చేయాలనీ, పనిచేస్తున్న కార్మికులను యథావిధిగా కొనసాగించాలని గతంలోనే హైకోర్టు ప్రభుత్వాధికారులకు సూచించిందని గుర్తుచేశారు. హైకోర్టు సూచనలు అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తూ కేవలం రూ.250 రోజు వేతనం అమలు చేస్తూ ప్రైవేటు వ్యక్తులకు కాంట్రాక్ట్ అప్పగించడం కార్మికుల పొట్ట కొట్టడమేనని విమర్శించారు. సిఐటియు ఉయ్యూరు కార్యదర్శి సజ్జ బాలగంగాధర్ మాట్లాడుతూ గండిగుంట గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ.500 ఇవ్వాలనీ, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న పోలినాయుడు

బిసిల ఆత్మ గౌరవాన్ని కాపాడిన చంద్రబాబు : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ మహిళ అనురాధను ఓడించడానికి సైకో ముఖ్యమంత్రి అనేక అడ్డదారులు తొక్కారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. శనివారం స్థానిక టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో బీసీ మహిళా పంచుమర్తి అనురాధకు ఎవరు ఓటు వేయకూడదని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను సైతం ఈ సైకో ముఖ్యమంత్రి భయపెట్టే ప్రయత్నం చేసాడని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీకి టెక్నికల్‌గా 23 మంది సభ్యులు ఉన్నప్పటికీ 4గురు ఎమ్మెల్యేలను తనవైపు తిప్పుకుని ఈ ఎన్నికల్లో వారు తెలుగుదేశానికి ఓటు వేయకుండా చేశాడన్నారు. అనురాధను తెలుగుదేశం పార్టీ నారా చంద్ర బాబు నాయుడు గెలిపించి యావత్ బీసీల ఆత్మ గౌరవాన్ని కాపాడారని కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నినా న్యాయమే గెలుస్తుందని మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి బాబా ప్రసాద్,మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించాలి : అఖిలపక్షం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

స్వాతంత్ర సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనంపై అధికార పార్టీ నాయకులు రాజకీయాలు చేయడం తగదని అఖిలపక్షం నేతలు స్పష్టం చేశారు. కీర్తిశేషులు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణంపై జరుగుతున్న అన్యాయంపై హిందూ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ ఏ ఆర్ కే మూర్తి అధ్యక్షతన శనివారం స్థానిక ఓ ప్రైవేట్ హోటల్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణంపై పాలకులు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు తెలియజేసే విధంగా అఖిలపక్షం నాయకులు కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచిలీపట్నం నగర కార్పొరేషన్‌లో భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి ఈ నెలలో జరిగే కౌన్సిల్ ఎజెండాలో ఎన్ ఓ సి ఇవ్వకపోతే ఉద్యమన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీతారామయ్య త్యాగాలు మరువలేనివన్నారు.అ లాంటి మహనీయుడు పేరుమీద యూనియన్ బ్యాంకు వారు ముందుకొచ్చి ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా రూ.40 కోట్ల పైబడిన వ్యయంతో మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్ రెవెన్యూ కళ్యాణ మండపం పక్కన జిల్లా కలెక్టర్ స్థలం కేటాయించిన మచిలీపట్నం నగర కార్పొరేషన్ ఎన్వోసీ ఇవ్వకపోవడంతో అంతర్యం ఏమిటో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల అంతర్గత విభేదాలతో బందరు అభివృద్ధిని అడ్డుకోవద్దని కోరారు. అభివృద్ధిని అడ్డుకుంటే పాలకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అఖిలపక్ష నాయకులు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి, బండి రామకృష్ణ, జనసేన నాయకుడు, గడ్డం రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, బిజెపి నాయకులు, పంతం గజేంద్ర, ధూళిపాళ్ళ శ్రీరామచంద్రమూర్తి, నాగలింగం అయోధ్య రామచంద్రరావు, సిపిఎం నగర కార్యదర్శి, బి.సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు, గొర్రెపాటి గోపీచంద్, గుమ్మడి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కోడమంచిలి చంద్రశేఖర్, సిపిఐ నాయకుడు, లింగం ఫిలిప్, ఏ ఐ టి యు సి నాయకుడు ఎం నాగరాజు, మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, పుప్పాల ప్రసాద్, మైనార్టీ నాయకుడు, ఎండి సులేమాన్, బ్రాహ్మణ సంఘం నాయకులు, వేమూరి రామకృష్ణారావు, పి.వి ఫణి కుమార్, మోపర్తి సుబ్రమణ్యం, విజ్జమూరి శివరాం, సింగరాజు గోవర్ధన్, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అఖిలపక్ష నాయకులు

గాలికుంటు వ్యాధి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-పెదపారుపూడి

జాతీయ పశు వ్యాధి వైద్య నియంత్రణ పథకంలో భాగంగా సీజనల్‌గా వచ్చే గాలి కుంటి వ్యాధి నివారణకు టీకా ద్వారా పశు ఆరోగ్యంగా ఉంటుందని ఎలమర్రు సబ్ డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ జి వి నరసింహారావు అన్నారు. శనివారం యలమర్రు గ్రామంలో సంచార పశు వైద్యశాల వాహనం పర్యటించింది. నరసింహారావు మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల ఇంటి వద్దకు వెళ్లి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్నామన్నారు. ఈనెల 25 నుండి ఏప్రిల్ 24 తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో పశువులకు టీకా వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరి అనూష, పశు వైద్యులు డాక్టర్ హెచ్ జయంత్, డాక్టర్ ఎన్.వనిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బుద్ధప్రసాద్ పరామర్శ

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, స్థానిక టిడిపి నేతలతో కలిసి శనివారం పరామర్శించారు. కోడూరులో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందిన టిడిపి నాయకులు, మాజీ గ్రామ ఉపసర్పంచ్ జరుగు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగు వెంకటేశ్వరరావునరసింహపురం గ్రామంలో మృతి చెందిన పరుచూరి సూర్యవతి కుమారుడు ప్రసాద్‌ను పరామర్శించారు. వీరి వెంట మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, కాగిత రామారావు, మద్దూరి కాంతారావు, బడే వీరబాబు, బడే గాంధీ, చింతల రమేష్, వేములపల్లి రాజేష్, వేములపల్లి శ్రీకృష్ణ, బొడ్డు వెంకన్న, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, గంటా గాంధీ, యలవర్తి వెంకటేశ్వరరావు స్థానిక టిడిపి నేతలు ఉన్నారు.

పరామర్శిస్తున్న బుద్ధప్రసాద్

కమ్యూనిస్టుల త్యాగాలతో పెత్తందారుల ఆగడాలకు అడ్డుకట్ట

(మొదటి పేజీ తరువాయి)

పేదల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలు నిర్వహించిన మహనేత గుంటూరు బాపనయ్య అని కొనియాడారు. శ్రమజీవుల రాజ్య స్థాపన ద్వారానే బాపనయ్యకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ చల్లపల్లి జమీందారుకు, భూస్వాములకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన బాపనయ్య తన జీవితాన్ని శ్రమ జీవుల అభ్యున్నతికి ధారపోశారన్నారు. సమాజంలో వేళ్లూనుకుని ఉన్న కులవ్యవస్థకు వ్యతిరేకంగా మహనేత బాపనయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల కృష్ణ, స్థానిక నాయకులు వై.కృష్ణ, కందుకూరి వెంకటేశ్వర్లు, బాపనయ్య కుమార్తె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ముందుగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్, జిల్లా నాయకులు అప్పన్న విప్లవగేయాలను ఆలపించారు.

అమ్మాజీ చారిటబుల్ ట్రస్ట్ సాయం

కంకిపాడు : మండలంలోని నెప్పల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ కారణంగా ఇల్లు కాలిపోయిన గొర్ల శివ భవాని కుటుంబానికి ఆ గ్రామానికి చెందిన చలసాని నాగమణి ఫౌండేషన్ (అమ్మాజీ చారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో అమెరికా చికాగో నగరానికి చెందిన తానా సభ్యులు హేమా కానూరు, సందీప్ వెల్లంపల్లి వారు రూ.15 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే నెప్పల్లి గ్రామంలో ఈడుపుగంటి కిరణ్, కొంతమంది పేద విద్యార్థులకు చదువు ఫీజుల నిమిత్తం రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. నెప్పల్లిలోనేగాక చుట్టుపక్కల గ్రామాల్లో పేద కుటుంబాలను ఆదుకునేందుకు అమ్మాజీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత చలసాని అరుణ్ ప్రసాద్ గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేశారు. భవిష్యత్తులో ఎవరికి ఏ సమస్య వచ్చినా దాతల సహకారంతో తన వంతు అన్ని విధాలా సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నల్లూరి కిరణ్, వల్లభనేని శివ, ట్రస్ట్ సభ్యులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, కొండవీటి రత్నబాబు, టిడిపి నెప్పల్లి గ్రామ అధ్యక్షులు కొలుసు గోవిందరాజు, ఎంపిటిసి సభ్యులు దేవినేని శివయ్య, రాజు, లక్ష్మణ్, ఏ నాని, రాము తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తుమ్మూరు రాజశేఖరరెడ్డి, తండ్రి : వెంకట్రామిరెడ్డి, డోర్ నెం. 3-1, బోళ్లపాడు గ్రామం, ఉయ్యూరు మండలం, కృష్ణాజిల్లా. నా పేరున గల పాస్‌పోర్టు నెం. **F9979179** ది. 23-03-2023న బోళ్లపాడు నుండి ఉయ్యూరు మార్గమధ్యంలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింద తెలిపిన నా అడ్రస్‌కు అందజేయగలరు.

ఇట్లు
తుమ్మూరు రాజశేఖరరెడ్డి,
తండ్రి : వెంకట్రామిరెడ్డి,
బోళ్లపాడు గ్రామం, ఉయ్యూరు మండలం.
కృష్ణాజిల్లా. సెల్ : 9533410997

గ్రామపంచాయతీ కార్యాలయం – పెరకలపాడు

కంచికచర్ల మండలం, యన్‌టిఆర్ జిల్లా.

టెండర్ ప్రకటన

కంచికచర్ల మండలం, పెరకలపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు చేయుటకుగాను కాంట్రాక్ట్ ఏజెన్సీ పద్ధతిపై సీల్డు టెండర్లను ది. 29-03-2023వ తేదీన ఉదయం 11.00 గం.లకు ఈ దిగువ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శిచేగాని లేక వారి అనుమతి పొందబడిన వారిచేగాని తీసుకొనబడి అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున మధ్యాహ్నం 12.00 గం.లకు తెరువబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ-1 (ఒకరు)	01-04-2023 నుండి	
2.	వీధి దీపముల నిర్వహణ-1 (ఒకరు)	31-03-2024 వరకు	రూ.1000/-
3.	పారిశుధ్య నిర్వహణ-1 (ఒకరు)		

నోటు : 1) గతంలో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంటు చేయబడును. 3) టెండరు స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామపంచాయతీకి కలదు.

సం|| వి.సుబ్రహ్మణ్యం,
పంచాయతీ కార్యదర్శి,
పెరకలపాడు గ్రామపంచాయతీ.

గ్రామ పంచాయతీ కార్యాలయం, పెద్దవరం

నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన

తేదీ : 24.3.2023

ఎన్‌టిఆర్ జిల్లా, నందిగామ మండలం పెద్దవరం గ్రామ పంచాయతీ నందు 2023-24 సం..నకు ది.1.4.2023 నుండి 31.3.2024 వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.28.3.2023వ తేదీ ఉదయం 12 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు టెండరుదార్ల సమక్షంలో గ్రామ కార్యదర్శి గారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన సిబ్బంది	పని కాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	2	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00
2.	ఎలక్ట్రీషియన్	2	01.4.2023 నుండి 31.3.2024	రూ.1.000-00
3.	స్వీపర్	2	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00

గమనిక : ప్రస్తుతం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం|| బాణావత్తు చినదేవి, **సర్పంచ్, పెద్దవరం**

సం|| పిబివిఎన్ జనార్ధన్ కుమార్, **పంచాయతీ కార్యదర్శి, పెద్దవరం**

గ్రామ పంచాయతీ కార్యాలయం- ఐతవరం

నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన

తేదీ : 24.3.2023

ఎన్‌టిఆర్ జిల్లా,నందిగామ మండలం ఐతవరం గ్రామ పంచాయతీ నందు 2023-24 సం..నకు ది.1.4.2023 నుండి 31.3.2024 వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.27.3.2023వ తేదీ ఉదయం 11 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు టెండరుదార్ల సమక్షంలో గ్రామ కార్యదర్శి గారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన సిబ్బంది	పని కాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00
2.	ఎలక్ట్రీషియన్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1.000-00
3.	స్వీపర్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00

గమనిక : ప్రస్తుతం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం|| నాయుడు ఉదయలక్ష్మీ, **సర్పంచ్, ఐతవరం**

సం|| పిబివిఎన్ జనార్ధన్ కుమార్, **పంచాయతీ కార్యదర్శి, ఐతవరం.**

గ్రామ పంచాయతీ కార్యాలయం- కంచల

నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన

తేదీ : 24.3.2023

ఎన్‌టిఆర్ జిల్లా,నందిగామ మండలం కంచల గ్రామ పంచాయతీ నందు 2023-24 సం..నకు ది.1.4.2023 నుండి 31.3.2024 వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.29.3.2023వ తేదీ ఉదయం 11 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు టెండరుదార్ల సమక్షంలో గ్రామ కార్యదర్శి గారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన సిబ్బంది	పని కాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00
2.	ఎలక్ట్రీషియన్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1.000-00
3.	స్వీపర్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00

గమనిక : ప్రస్తుతం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం|| చలమల కవిత, **సర్పంచ్, కంచల**

సం|| పిబివిఎన్ జనార్ధన్ కుమార్, **పంచాయతీ కార్యదర్శి, కంచల**

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

E.P.No.1162/2018 IN A.O.P. No.485/2014

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory
..... DHR/Claimant
Vs
Gnana Prasad Mokkapati Shaik Baji
... JDRs/Respondents

NOTICE TO JDR 1 & 2/ RESPONDENT

Gnana Prasad Mokkapati S/O.Subash Babu H.No: 6-78 ,Society Bazar,Near Panchayathi Office Nidamanuru ,Krishna Dist Andhra Pradesh - 521134
Shaik Baji S/O.Bademiya D.No:3-124, Indiranagar, Yanamalakuduru Vijayawada, Andhra Pradesh 520007

Take notice that the above Execution Petition filed by the DHR/ Climant praying orders against JDR -1&2. The same is posted to 29-03-2023 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10.30 A.M. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

(By order of the Hon'ble Court)

K.MADHU SUDHAN RAO
Advocate, Durgivari St,
Near Nimmagadda Chowltry,
Gandhinagar,
Vijayawada - 520003
Mobile No.8317508090

IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA

E.P.No.476/2018 IN A.O.P. No.804/2013

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd., Rep. by its Authorized Signatory
.... D.Hr/Claimant
Vs
Kothapalli Simon
Putta V V Lakshmi Narayana
..... J.Drs/Respondents

NOTICE TO JDR 2/ RESPONDENT

Putta V V Lakshmi Narayana, S/o. Venkateswarlu, H.No. 32-13-53/150a, Mogalaraj puram, Vijayawada - 520010.

Take notice that the above Execution Petition filed by the DHR/Clamant praying orders against JDR-2. The same is posted to 04-04-2023 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10.30 A.M. failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

(By order of the Hon'ble Court)

CH.MARKONDIAH
Advocate, D.N0.29-1-30A,
Sri Saradha Towers
Sheshadri Sai Street,
Governerpet Vijayawada-520002
Ph.No.9440636278, 7989417371

గ్రామపంచాయతీ కార్యాలయం – పొట్టిపాడు

టెండర్ ప్రకటన

తేది : 25-03-2023

కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, పొట్టిపాడు గ్రామపంచాయతీ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు నిర్వహించుటకు సీల్డ్ టెండర్లు ది.29-03-2023 ఉదయం 11.00 గం.లకు ఏజెన్సీ/కాంట్రాక్టర్ నుండి కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీలు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 1.00 గం.లకు అప్పటి వరకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో సీలు టెండర్లు తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు షెడ్యూల్‌లో ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు పంచాయతీ కార్యాలయంలో పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలము	ధరావత్తు
1.	శానిటేషన్ సిబ్బంది	2	01-04-2023 నుండి	
2.	ట్యాంక్ ఆపరేటర్	1	31-03-2024 వరకు	రూ.1000/-
3.	ఎలక్ట్రీషియన్	1		

నోటు : 1) పంచాయతీ వారిచే తయారు చేయబడిన షెడ్యూల్ షరతులు వగైరా పంచాయతీ కార్యాలయంలో పొందగలరు. 2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి నెలకు ఒక పర్యాయం సొమ్ము చెల్లించబడును. 3) కార్మికులకు విధిగా ప్రతినెలా పేమెంట్ చేయవలెను. 4) గ్రామపంచాయతీ సూచించిన ప్రదేశంలో మాత్రమే చెత్త డంపింగ్ చేయవలెను. 5) విధుల నిర్వహణలో ఏ విధమైన ఆలస్యం జరిగినా యెడల ఏ విధమైన నోటీసు ఇవ్వకుండా టెండరు రద్దు పరచబడును. 6) పారిశుధ్య పనుల నిర్వహణలో 70% పురుషులు 30% స్త్రీలు ఉండవలెను. 7) గతంలో పనిచేసిన వర్కర్లకి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం|| జి.అప్పారావు
పంచాయతీ కార్యదర్శి,
పొట్టిపాడు గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం –నందమూరు

టెండర్ ప్రకటన

తేది : 25-03-2023

కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, నందమూరు గ్రామపంచాయతీ ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు నిర్వహించుటకు సీల్డ్ టెండర్లు ది.29-03-2023 ఉదయం 11.00 గం.లకు ఏజెన్సీ/కాంట్రాక్టర్ నుండి కార్యదర్శి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీలు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 1.00 గం.లకు అప్పటి వరకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో సీలు టెండర్లు తెరువబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు షెడ్యూల్‌లో ధరావత్తు చెల్లించి టెండర్లలో పాల్గొనవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఇతర విషయములు పంచాయతీ కార్యాలయంలో పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలము	ధరావత్తు
1.	ట్యాంక్ ఆపరేటర్	1	01-04-2023 నుండి	
2.	ఎలక్ట్రీషియన్	1	31-03-2024 వరకు	రూ.1000/-
3.	స్వీపర్	1		

నోటు : 1) పంచాయతీ వారిచే తయారు చేయబడిన షెడ్యూల్ షరతులు వగైరా పంచాయతీ కార్యాలయంలో పొందగలరు. 2) గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి నెలకు ఒక పర్యాయం సొమ్ము చెల్లించబడును. 3) కార్మికులకు విధిగా ప్రతినెలా పేమెంట్ చేయవలెను. 4) గ్రామపంచాయతీ సూచించిన ప్రదేశంలో మాత్రమే చెత్త డంపింగ్ చేయవలెను. 5) విధుల నిర్వహణలో ఏ విధమైన ఆలస్యం జరిగినా యెడల ఏ విధమైన నోటీసు ఇవ్వకుండా టెండరు రద్దు పరచబడును. 6) పారిశుధ్య పనుల నిర్వహణలో 70% పురుషులు 30% స్త్రీలు ఉండవలెను. 7) గతంలో పనిచేసిన వర్కర్లకి ప్రాధాన్యత ఇవ్వబడును.

సం|| జి.అప్పారావు
పంచాయతీ కార్యదర్శి,
నందమూరు గ్రామపంచాయతీ.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

రెడ్డిగూడెం బ్రాంచి, డి.నెం. 753, మెయిన్‌రోడ్, రెడ్డిగూడెం మండలం, యన్.టి.ఆర్.జిల్లా. ఆం.ప్ర.-521215, ఫోన్ : 08673-279399,
email:ubin0544370@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు ఋణగ్రహీత(లు) & హామీదారులు (లు) ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్ తనఖాలో / ఛార్జిలో వున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెడ్డిగూడెం బ్రాంచి, రెడ్డిగూడెం మండలం, యన్.టి.ఆర్.జిల్లా** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి స్వాధీనం తీసుకొనబడినవి. వాటిని సెక్యూర్డు క్రెడిటార్ **"ఎక్కడ ఉన్నది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే"** పద్ధతిలో ది. 24-03-2022న **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెడ్డిగూడెం బ్రాంచి, రెడ్డిగూడెం మండలం, యన్.టి.ఆర్.జిల్లా** వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము తేది : **28-02-2023** నాటికి **రూ.5,00,930/- (అక్షరాల ఐదు లక్షల తొమ్మిది వందల ముప్పై రూపాయలు మాత్రమే)** మరియు **తేది: 31-05-2016** నుండి ఒప్పంద పూర్వక రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం రాబట్టుకొనుటకు విక్రయం చేయుట నిర్ణయించినారు. **ఋణగ్రహీత, సహ-దరఖాస్తుదారు & హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ కొలుసు జమలయ్య (ఋణగ్రహీత), తండ్రి: తిరుపతయ్య,** డి.నెం. 1-178/2, కొత్తనాగులూరు, రెడ్డిగూడెం మండలం, యన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521230. **2) శ్రీ మొర్ల వెంకట సాంబశివరావు (హామీదారుడు), తండ్రి : వెంకటేశ్వరరావు,** డి.నెం.1-54/1, కొత్తనాగులూరు, రెడ్డిగూడెం మండలం, యన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521230

వేలం తేది మరియు సమయం: 28-03-2023 ఉదయం 11.00 గం||ల నుండి సాయంత్రం 5.00 గం||ల వరకు (10 నిమిషాలు) ధరావత్తు సమర్పించుటకు చివరితేది : 27-03-2023న సా|| 4.00 గం||ల లోపుగా

విక్రయము జరుపుటకు నిర్ణయించిన స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరములు

మైలవరం సబ్ రిజిస్ట్రార్ ఫైల్, యన్.టి.ఆర్.జిల్లా, రెడ్డిగూడెం, నాగులూరు, ఆర్.యస్.నెం. 116/5లోని అసెస్మెంట్ నెం. 660లో ఆర్.సి.సి. భవనముతో కూడిన 348 చ|గ|ల ఇంటి స్థలము యావత్తు ఆస్తి.

రిజర్వు ధర రూ.20,35,750/-, ధరావత్తు : రూ.2,35,750/-, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఇ- వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనల కొరకు దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ అనగా www.unionbankofindia.co.in, www.mstcecommerce.com, www.ibapi.in ను సందర్శించగలరు.

అధీకృత అధికారి వారికి వున్న సమాచారం మేరకు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబరెన్సులు లేవు. ఆసక్తి గల బిడ్డరు వేలం యొక్క పూర్తి వివరములు మరియు ఆస్తి తనిఖీ చేసుకొనేందుకు అధీకృత అధికారి / బ్రాంచి మేనేజర్ గారికి పైన తెలిపిన తేదీన సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన మొబైల్ నెం. 7032695480 (మొబైల్), టెలిఫోన్ నెం.08673-279399 ఇ-మెయిల్ ubin0544370@unionbankofinai.bank, రెడ్డిగూడెం బ్రాంచి, రెడ్డిగూడెం మండలం, యన్.టి.ఆర్.జిల్లా.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 యొక్క రూల్ 8 (6) రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 30 రోజులు అమ్మకం

ఈ నోటీసు ప్రకటనపై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించగలరు.

తేది: 10-03-2023 ప్రదేశం : రెడ్డిగూడెం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెడ్డిగూడెం బ్రాంచ్

వేగంగా సిమెంటు రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండల పరిధిలోని ఉత్తర చిరువోలులంక గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉపాధి హామీ పథకం నిధులతో రోడ్ల నిర్మాణాన్ని శనివారం చేపట్టగా, పంచాయతీ సర్పంచ్ చింతా శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ శాఖ ఏఇ బొప్పన శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కొల్లిపర రామ కోటేశ్వరరావు లు పర్యవేక్షించారు. జిల్లా పరిషత్ రోడ్డు నుంచి శివాలయం వరకు రూ. నాలుగు లక్షల నిధులతో 75 మీటర్ల మేర అలాగే జిల్లా పరిషత్ రోడ్డు నుంచి శ్రీ గుర్రమ్మ తల్లి ఆలయం వరకు రూ. నాలుగు లక్షల 50వేలతో 86 మీటర్ల మేర రోడ్డును నిర్మిస్తున్నట్లు బొప్పన శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు బొమ్మసాని లక్ష్మణరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడే రామకష్ణారావు, గ్రామ సచివాలయ ఇన్చార్జి ఇంజనీరింగ్ అసిస్టెంట్ చిలకలపూడి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు

ప్రజాశక్తి-మోపిదేవి

ఆవులు గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి శిబిరాన్ని మోపిదేవి సర్పంచ్ నందిగం మేరీ రాణి ప్రారంభించారు. మండల కేంద్రమైన మోపిదేవి పశువైద్యశాలలో శనివారం ఏర్పాటు చేసిన శిబిరంలో జెడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, రావి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. మోపిదేవి పశువైద్యాధికారి నందకిషోర్ మాట్లాడుతూ ఈనెల 25 నుంచి ఏప్రిల్ 24 వరకు మండలంలోని మోపిదేవి, పెద్ద కళ్ళేపల్లి పశు వైద్యశాలలకు సంబంధించి 13 గ్రామ పంచాయతీలలోని పాడి రైతులు తమ పశువులకు ఉచితంగా అందించే గాలికుంటు టీకాలను వేయించాలన్నారు. నాలుగు నెలల వయసున్న దూడల నుంచి అన్ని పశువులకు టీకాలు వేస్తామన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పశు వైద్య శాఖ సిబ్బంది పాల్గొని పశువులకు టీకాలు వేస్తారు అన్నారు. శనివారం మోపిదేవిలో 45 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నందిగం అభిషేక రావు, పాలకేంద్రం ప్రెసిడెంట్ బొందలపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ దాడులు దుర్మార్గం : సిఐటియు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

త్రిపురలో ప్రతిపక్ష నాయకుల ఇళ్లు, ఆఫీసులపై బిజెపి ,ఆర్ ఎస్ ఎస్‌గుండాల దాడిని ప్రజలందరూ ముక్త కంఠంతో ఖండించాలని డిమాండ్ చేస్తూ

మాట్లాడుతున్న బూర సుబ్రహ్మణ్యం

సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారంస్థానిక కోనేరు సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు నగర అధ్యక్షుడు బి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ త్రిపురలో ఇటీవల త్రిపుర లో జరిగిన ఎన్నికల్లో బిజెపి గెలిచిన వెంటనేరాష్ట్రవ్యాప్తంగా బిజెపి ఆర్ఎస్ఎస్ దాడులు ప్రారంభించిందన్నారు. ఐ సి ఇ యు డివిజన్ కార్యదర్శి జి కిషోర్ కుమార్ మాట్లాడుతూ త్రిపుర వామపక్ష ప్రభుత్వం 1991 నుంచి సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతోందన్నారు. సిఐటియు నగర కార్యదర్శి జయరావు, టి చంద్రపాల్, సి హెచ్ రాజేష్ ,ఎస్ ధనుంజయరావు, పి నాగయ్య, ఎండి యూనస్, ఇడే రామారావు, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

30న చలో శృంగవృక్షం : మాల మహానాడు

ప్రజాశక్తి-అవనిగడ్డ

కాకినాడ జిల్లా తొండంగి మండలం శృంగవృక్షం అమ్మవారి జాతరలో అల్లర్లకు పాల్పడి ఎస్సీ కాలనీ పై పెత్తందారులు దాడిచేయటాన్ని నిరశిస్తూ ఈనెల 30న 'చలో శృంగవృక్షం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కృష్ణాజిల్లా మాల మహానాడు అధ్యక్షులు దోవ గోవర్ధన్ చెప్పారు. శనివారం ఆయన పాత ఎడ్ల లంకలో విలేకరులతో మాట్లాడారు. పెత్తందారులు కర్రలు, రాళ్లు బీర్ బాటిళ్లతో మూకుమ్మడిగా దాడి చేసి పలువురు వ్యక్తులను తీవ్రంగా గాయపర్చారన్నారు. తొండంగి గ్రామానికి చెందిన యువకుడు నడిపల్లి రాము హత్యకు గురయ్యాడన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బేతాళ శరత్ ఇచ్చిన పిలుపుమేరకు 'చలో శంగవృక్షం కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు

శ్రీ చైతన్య విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఫిబ్రవరి 12వ తేదీన అవనిగడ్డలోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన ఐ ఎన్ టీఎస్ ఓ ఫైనల్ లెవెల్ పరీక్షలలో అవనిగడ్డ చైతన్య విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రమేష్ బాబు తెలిపారు. ఈ పోటీల్లో తమ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారని చెప్పారు. 35 మంది కన్సొలేషన్ బహుమతులు సాధించారన్నారు. 63 గోల్డ్ మెడల్స్ తో పాటు ఐదు స్పెషల్ బహుమతులు పొందినట్లు చెప్పారు. ఈ సందర్భంగా అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు సర్టిఫికెట్ల తో ప్రిన్సిపాల్ సత్కరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరినీ ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల ఈజీఎం ఎం మురళీకృష్ణ, ఆర్ఐ రాజేష్ బాబు, డీన్ సుధాకర్, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి జి.శివాజీ, ఏవో శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) .....విశ్వాసానికి మరోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్
27-33-40, మొదటి అంతస్థు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
ఫోన్ : 0866-2571633, 2571634, ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జీలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారి / సెక్యూర్డు క్రెడిటార్ స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ సాయి వైష్ణవి ట్రేడింగ్స్, మేనేజింగ్ పార్టనర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, పార్టనర్ : శ్రీమతి దాకారపు పార్వతి, (ఖాతా నెం.4242008700001107 & 424200IL0000036) హామీదారు : శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి దాకారపు పార్వతి, శ్రీమతి నిమ్మగడ్డ భూలక్ష్మి, శ్రీ నలకుర్తి ఇమ్మానుయేల్ బాబు, శ్రీ ఇవటూరి జయరామ్, శ్రీమల్పూరి శ్రీనివాస్, శ్రీమతి మల్పూరి రాజేశ్వరి, శ్రీమతి కట్టా స్వరాజ్యం బ్రాంచ్ ఆఫీస్ : శ్రీనగర్ కాలనీ - 424200

డిమాండ్ నోటీసు తేది : 29-09-2021 ప్రకారం తేది.08-06-2021 (ఎన్‌పిఎ తేది) నాటికి బకాయి రూ.5,36,10,724.51 పై. (అక్షరాల ఐదు కోట్ల ముప్పై ఆరు లక్షల పది వేల ఏడు వందల ఇరవై నాలుగు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) మరియు **తేది.01-06-2021** నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక స్వాధీనతా తేది : 07.12.2021**

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 10.04.2023, సాయంత్రం 4 గం॥ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-

ఇ-వేలం తేది, సమయం 11-04-2023 ఉ॥ గం॥ 11.00 నుండి మ॥ గం॥ 2.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ మల్పూరి శ్రీనివాస్ మరియు శ్రీమతి మల్పూరి రాజేశ్వరి గార్ల పేరున గల ఆస్థి : **ఐటమ్ నెం.1 :** ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, నూజివీడు, ద్వారకా రోడ్, రెవెన్యూ వార్డు నెం. 25, ఆర్.యస్.నెం.450/1, ప్రస్తుత సబ్-డివిజన్ ఆర్.యస్.నెం.450/6 లోని సమీప డి.నెం.25-117, క్రొత్త డి.నెం.25-229/1 వద్ద 3767.80 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో 52.95 చ.గ.లకు సమానమైన 44.22 చ.మీ.లు విస్తీర్ణం గాగల అవిభాజ్యపు మరియు అనిర్ధేశపు ఉమ్మడిగా ఏర్పడిన ఆస్థినకు **హద్దులు : తూర్పు :** శ్రీ మాదినేని నరసింహారావు గారిచే అమ్మబడిన ఆస్థి, **దక్షిణం :** 30.00 అ.లు వెడల్పు మున్సిపల్ రోడ్డు కొరకు కొంతమేర మరియు ఇంతియాజ్ బేగం గారి ఆస్థి కొంతమేర, **పడమర :** యన్.యన్.పి.యొక్క ఆస్థి, **ఉత్తరం :** శ్రీ యనమదల వెంకట నరసింహారావు గారి ఆస్థి. **ఐటమ్ నెం.2 :** ఐటమ్‌నెం.1లో తెలిపిన 3767.80 చ.గ.లు విస్తీర్ణంలో గంధర్వ అపార్ట్‌మెంట్స్ అనుపేరు తో నిర్మించిన నిర్మాణము నందు బి-బ్లాకు, 3వ అంతస్థులో, 1025 చ.అ.లు ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియాతో కలిపి స్టిల్ట్ ఫ్లోర్ నందు కేటాయించిన పార్కింగ్ ఏరియాతో గల అన్ని యీజిమెంటరీ హక్కులతో సహా ఉన్న నివాసిత ఫ్లాటు నెం.409 అమ్మకపు దస్తావేజు నెం.8692/2014, తేది.21-11-2014 ప్రకారం యావత్తు ఆస్థినకు **హద్దులు : తూర్పు :** కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఒపెన్ టు స్కై, లిఫ్ట్ & ఫ్లాటు నెం.410, **ఉత్తరం :** శ్రీ యనమదల వెంకట నరసింహారావు గారి ఆస్థి.	రూ. 23.70 లక్షలు	రూ. 2.37 లక్షలు
శ్రీమతి కట్టా స్వరాజ్యం గారి పేరున డాక్యుమెంట్ నెం.608/1985, తేది.09-04-1985 ప్రకారం గల ఆస్థి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలం, అసెస్‌మెంట్ నెం.5372, ప్రస్తుత సబ్-డివిజన్ ఆర్.యస్.నెం.514/1, డి.నెం.13-264 వద్ద డి.నెం.514/1 లోని ఎ.0.06-3/4 సెంట్లు నివాసిత ఆస్థిగా ఏర్పడిన దానికి సమానమైన 326.70 చ.గ.లు విస్తీర్ణము గల స్థలములో ఉన్న ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనము యావదాస్థినకు **హద్దులు : తూర్పు :** శ్రీ దొడ్డపనేని గారి భూమి, **దక్షిణం :** నాగార్జున సాగర్ కెనాల్, **పడమర :** 24.00 అ.లు కాలనీ రోడ్డు, **ఉత్తరం :** ఇతరుల ఆస్థి.	రూ. 31.40 లక్షలు	రూ. 3.14 లక్షలు
శ్రీ ఇవటూరి జయరామ్ గారి పేరున డాక్యుమెంట్ నెం.5675/2013, తేది.24-12-2013 ప్రకారం గల ఆస్థి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, బొమ్ములూరు గ్రామ పంచాయితీ, గంగాధరపురం గ్రామం, ఆర్.యస్.నెం.5/3 లోని ప్లాటు నెం.10 (తూర్పు భాగము) నందు 157.75 (135.90 చ.మీ.లు) విస్తీర్ణం నివాసిత ఆస్థిగా ఏర్పడిన స్థలము నందలి డి.నెం.4-11-4ఎ తో గల క్రింద మరియు మొదటి అంతస్థులతో కూడిన ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనముగా గల యావదాస్థినకు **హద్దులు : తూర్పు :** 24.00 అ.లు వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాటు నెం.11, **పడమర :** శ్రీమతి త్రిపురనేని లక్ష్మి గారి యొక్క ఆస్థి, **ఉత్తరం :** ప్లాటు నెం.9.	రూ. 32.00 లక్షలు	రూ. 3.20 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :
1. **సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తెలిపిన తదుపరి నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.**
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరములమేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ http://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.11-04-2023, ఉదయం గం.11-00 ల నుండి మధ్యాహ్నం గం.2-00 ల వరకు** నిర్వహించెదరు.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://www.ibapi.in , https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/ , www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 24-03-2023
ప్రదేశం : విజయవాడ

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/-అధీకృత అధికారి,
పంజాబ్ నేషనల్ బ్యాంక్

ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు నవీన్ ఎంపిక

ప్రజాశక్తి-మోపిదేవి

మండల కేంద్రమైన మోపిదేవిలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్న కె.నవీన్ ఆదిత్య కుమార్ ప్రతిభను కనబరిచి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలితో పాటు పాఠశాల విద్యా కుటుంబం విద్యార్థినిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

వేలం ప్రకటన

గౌరవనీయులైన నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.8/2018 ఇన్ ఓ.యస్.నెం.274/2017

(2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు-విజయవాడ)

బిట్వీన్:
గుడె ధనలక్ష్మి ...డి. హెచ్. ఆర్
మరియు
బోళ్ళ సుశీల ...జె.డి. ఆర్

పై తెలిపిన జె.డి.ఆర్.కు చెందిన ఈ దిగువ తెలిపిన ఆస్థిని శ్రీ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు పై తెలిపిన ఇ.పి.బాకీ నిమిత్తంగా **ది.21-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితూ నూజివీడు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో బహిరంగ వేలం వేయుదురు.** కావున పాటదారులు సదరు తేదీన వేలమునకు హాజరయ్యి పాడుకొనవచ్చును.

షెడ్యూలు

కృష్ణా జిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్.జిల్లా, తిరువూరు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తిరువూరు మున్సిపాలిటీ పరిధిలో చేరిన తిరువూరు పట్టణంలోని ఆర్.యస్.నెం. 121/1 దాఖలా 169.4 చదరపు గజముల నివేశన స్థలం మరియు సదరు స్థలంలో నిర్మింపబడియున్న డాబా ఇంటికి హద్దులు:
తూర్పు: రోడ్డు. **దక్షిణం:** షేక్ దస్తగిరి సాహెబ్ గారి స్థలం. **పడమర:** షేక్ గీసు దారి స్థలం. **ఉత్తరం:** షేక్ ముస్తఫా గారి స్థలం.

డి.హెచ్.ఆర్ విలువ : రూ.5,00,000/-
అమీనా విలువ : రూ.7,00,000/-
వేలం తేదీ : 21-04-2023
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పులపాక వీరరాఘవులు
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది,
నూజివీడు. సెల్: 94903 38075

వైఎస్సార్ బీమాసాయం అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు నెహ్రూనగర్‌కు చెందిన మాతంగి మురళీ అనారోగ్యంతో విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద మట్టి ఖర్చుల నిమిత్తం శనివారం ఎంపీటీసీ సభ్యులు పెనుమాల పూర్ణ కవిత మురళి మొదటి కుమారుడు రణంకి రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో దిలీప్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఎ జె ఎల్ నరసింహారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ మౌనిక, వాలంటీర్ జి.శిరీష తదితరులు ఉన్నారు.

నగదు అందజేస్తున్న అధికారులు

కోలాటం ఆడుతున్న విద్యార్థినీవిద్యార్థులు

బాలోత్సవం ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ కస్తూరిబాయి

విజేతలకు బహుమతులు

సృజనాత్మకతను వెలికితీయడమే బాలోత్సవం గీటురాయి

● బాలోత్సవ జిల్లా ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు ● తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు

పిల్లల ప్రతిభాపాటవాలు, సజనాత్మక త శక్తిని వెతికి తీయటమే బాలోత్సవం గీటురాయని బాలోత్సవ జిల్లా ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు అన్నారు. తిరువూరు బాలోత్సవ కార్యక్రమాన్ని శ్రీవాహిని ఇంజినీరింగ్ కళా శాలలో నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కాస్తూరిభాయి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భం గా కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటే శ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో కొండలరావు మాట్లాడుతూ పాఠశాలల యజమా న్యాలు, తల్లిదండ్రులు మార్కులు, ర్యాంకులతో నిత్యం విద్యా ర్థులను పాఠశాలలో పుస్తకాలతో కుస్తీ పటిస్తూ, ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కానీ పిల్లల ప్రతిభాపాట వాలను మార్కులతోనో, మూస వార్షిక పరీక్షలతోనో కొలవలే మని, వారిలో దాగివున్న సజనాత్మ కతను, నైపు ణ్యతను, ప్రతిభను వెలికి తీసినప్పుడే వారిశక్తి సామర్థ్యాలను గుర్తించగలుగుతామని కొండలరావు అన్నారు. అలాంటివి మరుగునపడ నీయకుండా బయటకు తీసేందుకు బాలోత్సవం నిర్వహిస్తున్నామని పేర్కొ న్నారు.తిరువూరు బాలోత్సవం మొట్ట మొదటి ఈసంవత్సరం ప్రారంభించు కున్నామన్నారు. ఉన్నత పాఠశాలలోని బట్టీచదువు నుండి కాలేజీ చదువు పూర్తిచేసుకుని బయటకు వచ్చిన తర్వాత ఏంచేయాలో అర్థంకాక మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఆరు లక్షల మంది ఇంజనీరింగ్ చదివి బయటికి వచ్చే వాళ్ళలో జీవితంలో స్థిరపడే విద్యా ర్థులు అతితక్కువ మందిమాత్రమే ఉన్నారని చెప్పారు. అదే పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు చదువు తో పాటు కమ్యూనికేషన్ స్కిల్ ను, సజ నాత్మక తను వెలికి తీసివున్నట్లయితే ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా వత్తి నైపుణ్యంతో జీవితంలో స్థిరపడే అవకాశం ఉండేదని చెప్పారు. అందుకనే పిల్లలలో వ్యక్తిత్వ నైపుణ్యతను, వారిలో స్కిల్ ను బయటకు తీసే కార్యక్రమాన్ని బాలోత్సం నిర్వహిస్తున్నామని కొండలరావు అన్నారు. 2017లో విజయవాడలో ప్రారంభిం చినటువంటి అమరావతి భాలోత్సవం విజయవంతంతో ఈ ఏడు సంవత్సరాల్లో రాష్ట్రంలో దాదాపు 32 బాలోత్సవాలు ప్రారంభించామని చెప్పారు. బాలోత్సవం పట్టణ ప్రాంతాలకే కాకుండా ప్రతి మండలంలో కూడా నిర్వహిం చేందుకు ప్రణాళికను రూపొందిస్తు న్నామని చెప్పారు. పిల్లల యొక్క శక్తి సామర్థ్యాలు చదువులోనే కాకుండా ఆట, పాటలలో, క్రీడల్లో కూడా నైపుణ్యతను సాధించాలని చైర్ పర్స న్ అన్నారు. పిలల్లో మానసిక ఉల్లాసం కలిగించేందుకు బాలోత్సం ఎంతో దోహదపడుతుందని డాక్టర్లు తాళ్లూరి రామకోటేశ్వరరావు, వల్లభనేని రవీంద్ర అన్నారు. ఈకార్యక్రమంలో బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.హరికష్ణ, కార్యదర్శి కడిమి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యాన్ని చాటుతూ...

కార్యక్రమానికి హాజరైన చిన్నారులు, ప్రజలు

చిన్నారుల ఆటపాటలకు విద్యార్థినుల కేరింతలు

చిన్నారులు తయారు చేసిన నమూనాలు పరిశీలిస్తున్న దృశ్యం

పసుమర్తి వెంకటేశ్వరరావు

డాక్టర్ వల్లభనేని రవీంద్ర

డాక్టర్ రామకోటేశ్వరరావు

రామిశెట్టి కొండలరావు

వివిధ నమూనాలను తయారు చేస్తున్న చిన్నారులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.